

హస్తినాపురం డివిజన్‌లో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



లింగోజిగూడ డివిజన్ త్రిమూర్తి కాలనీలో తోట రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు



లింగోజిగూడ గౌడ సంఘంలో కందికంటి శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ మహిళలు

# శక్తివంచన లేకుండా అభివృద్ధి చేశా..

## ఆశీర్వదించి ఓటు వేయండి

- పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలి
- దేశానికే ఆదర్శంగా సీఎం కేసీఆర్ పాలన
- బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం
- ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



కేసీఆర్ రావాలి కొడుకా.. నువ్వే గెలవాలి బిడ్డా అంటూ.. త్రిమూర్తి కాలనీలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని ఆలింగనం చేసుకున్న అవ్వ

### అవ్వ ఆశీర్వాదం.. బీఆర్ఎస్ గెలుపు ఖాయం..

ఎల్బీనగర్, నవంబర్ 7: కేసీఆర్ రావాలి కొడుకా.. నువ్వే గెలవాలి బిడ్డా అంటూ ఓ అవ్వ ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆలింగనం చేసుకుని ఆశీర్వదించింది. లింగోజిగూడ డివిజన్ త్రిమూర్తికాలనీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుగుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఓ ఇంటి వద్ద అవ్వను పలుకరించగానే.. కేసీఆరే రావాలి కొడుకా.. నువ్వే గెలవాలి బిడ్డా అంటూ ఆ అవ్వ ప్రేమతో ఆలింగనం చేసుకోవడంతో పాటు ఆశీర్వదించింది. ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం రావాలని కోరింది. ఈ కార్యక్రమంలో నాయకులు మధుసాగర్, మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గడ్డిఅన్నారం డివిజన్‌లో యువ నాయకుడు గండి సన్నీయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దేవిరెడ్డి రణధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ భవానీప్రవీణ్‌కుమార్, నాయకులు జక్కల శ్రీశైలం యాదవ్, బిచినేపల్లి వెంకటేశ్వర్‌రావు, వూర నర్సింహ గుప్తా, రమేశ్ ముదిరాజ్, ఆనంద్ గౌడ్, బాలా గౌడ్, కిరణ్, శశిధర్‌రెడ్డి, హరీశ్‌చారి తదితరులు

ఎల్బీనగర్ జోన్‌బృందం, నవంబర్ 7: ఎల్బీనగర్ నియోకవర్గాన్ని శక్తివంచన లేకుండా అభివృద్ధి చేశానని, ఆశీర్వందించి మరోసారి అసెంబ్లీకి పంపాలని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. మంగళవారం హస్తినాపురం డివిజన్ ఈఆర్ఆర్ గార్డెన్స్‌లో 30 కాలనీ సంక్షేమ సంఘాల ఆత్మీయ సమ్మేళనంతో పాటు ఎల్బీనగర్ నియోజకవర్గం ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనాల్లో, లింగోజిగూడలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికల కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన అన్ని సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించామన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేశానని గుర్తు చేశారు. ఎల్బీనగర్ రూపు రేఖలు మారుస్తానని చెప్పానని, మార్చి చూపించామన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకున్నామన్నారు. ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారాలను నమ్మవద్దన్నారు. సంక్షేమ సంఘాలు తన గెలుపునకు సహకరించాలని కోరారు. తమ కాలనీల్లో చేసిన అభివృద్ధిని, పని విధానాన్ని ఆయా కాలనీల ప్రజలకు వివరించాలన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఎల్బీనగర్‌లో ట్రాఫిక్ చిక్కులు లేకుండా ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మాణం చేసి సిగ్నల్ ఫ్రీ ప్రయాణం సాగేలా చూశామన్నారు. పండ్ల మార్కెట్‌ను తరలించి టిమ్స్ ఆస్పత్రిని నిర్మిస్తున్నామని, జీవో 118 ద్వారా రిజిస్ట్రేషన్ల సమస్యలను తొలగించి 18 వేల కుటుంబాలకు మేలు చేయడం జరిగిందన్నారు. ఎస్ఎన్‌డీపీ పనుల ద్వారా వరద ముంపు సమస్యలను తొలగించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పద్మానాయక్, సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సత్యంచారి, హనుమాన్ దేవాలయం ధర్మకర్త శ్రీనివాస్ యాదవ్‌లతో పాటు పలువురు కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

### నియోజకవర్గం అభివృద్ధే.. గెలుపు బాటలు

ఎల్బీనగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధే బీఆర్ఎస్ గెలుపునకు బాటలు వేస్తుందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం లింగోజిగూడ డివిజన్‌లోని త్రిమూర్తి కాలనీలో బీఆర్ఎస్ నాయకుడు తోట రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు యువకులు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా, గౌడ సంఘంలో బీఆర్ఎస్ నాయకుడు కందికంటి శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు మైనార్టీ మహిళలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావు, బోయిని మహేందర్ యాదవ్, వరప్రసాద్‌రెడ్డి, మధుసాగర్, భగవంత్‌రాజ్, తిలక్‌రావు, రాకేశ్, ఇంద్రాజీ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి ఆదరించండి..

ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని చూసి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్, ఎమ్మెల్యే సతీమణి దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి అభ్యర్థించారు. మంగళవారం హయత్‌నగర్ డివిజన్‌లోని సూర్యనగర్ కాలనీలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమలాసుధీర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. రూ.3,718 కోట్ల బడ్జెట్‌తో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఫ్లైఓవర్లు, అండర్ పాసులు నిర్మించారని, దీంతో వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోయాయని వివరించారు. వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి ట్రంక్‌లైన్‌ను నిర్మించి ప్రజా సమస్యను పరిష్కరించారని తెలిపారు. అన్ని కాలనీల్లో మౌలిక వసతులు కల్పించి కాలనీవాసుల ఇబ్బందులను తొలగించారని పేర్కొన్నారు. మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, సీనియర్ నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరిరెడ్డి, భాస్కర్ సాగర్, సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

- హయత్‌నగర్ డివిజన్‌లోని రంగనాయకులగుట్ట, గణేశ్‌నగర్, భగత్‌సింగ్‌నగర్ కాలనీల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ రఫీక్, నాయకులు గంగని నాగేశ్, తొండ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కిడి రఘువీర్‌రెడ్డి, పోచబోయిన జగదీశ్‌యాదవ్, రుద్ర యాదగిరి, టి.మోహన్‌రెడ్డి, ఏలుకొండ రాంకోటి, కేకేఎల్ గౌడ్, సిద్దగౌని జగదీశ్‌గౌడ్, నాగేశ్ యాదవ్, నర్సింహ గౌడ్, చెంగల్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.
- నాగోల్ డివిజన్ పరిధి మధురానగర్ ఫేజ్-1,2, శివశంకర్‌కాలనీల్లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత, నాయకులు అనంతుల రాజిరెడ్డి, సతీశ్‌యాదవ్, సుర్వి రాజుగౌడ్, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.
- బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో డిఫెన్స్ కాలనీ, మాధవనగర్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఎల్బీనగర్‌లో జరిగిన అభివృద్ధిని ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ ధర్మకర్త గోగిరెడ్డి అంజిరెడ్డి, మేక సురేందర్‌రెడ్డి, నాయకులు ఉమామహేశ్వర్, గోగు శేఖర్‌రెడ్డి, ఆయా కాలనీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చింతలకుంటలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన ముస్లిం సోదరులు




శివశంకర్‌కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత



చంపాపేట డివిజన్‌లోని డిఫెన్స్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



రంగనాయకులగుట్ట కాలనీలో ప్రచారంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, బీఆర్ఎస్ నేతలు



హిమపురికాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, తదితరులు



సూర్యనగర్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి